

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నిజామాబాద్
కామారెడ్డి

గురువారం 22 మే 2025 5 పేజీలు




## ఇందిరమ్మ ఇండ్లతో

# పేదల కళ సాకారం

### - నేను బ్రతికి ఉన్నంత వరకు ప్రతి పేదోడికి ఇల్లు

### - ఎమ్మెల్యే మదన్మోహన్ రావ్

**సూర్య,లింగంపేట్**

ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులు పారదర్శకంగా నిర్మించుకోవాలని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావ్ అన్నారు.బుధవారం లింగం పేట్ మండల కేంద్రంలోని బీసీ కాలనీలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారుల ఇంటి నిర్మాణం కోసం భూమి పూజ చేసి మార్కౌట్ ఇచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంది రమ్మ ఇండ్లతో పేదోళ్ల కల సకారమైందన్నారు.ఎల్లారెడ్డి నియోజకవర్గంలో పది సంవత్సరాలు క్రితం (మిగతా 2లో)



## ఏసీబీ వలకు చిక్కిన

# పంచాయతీ కార్యదర్శి

**సూర్య మాక్లూర్**



మాక్లూర్ మండలం గొట్టుముక్కల పంచాయతీ కార్యదర్శి కట్కం గంగా మోహన్ అవినీతి నిరోధక శాఖ వలకు చిక్కారు.ఇటీవల గ్రామానికి చెందిన ముప్పడి రాజేందర్ అనే వ్యక్తి ఇంటి ప్లాట్ ను ఆన్లైన్ లో నమోదు చేయుటకు దరఖాస్తు చేసుకున్నాడు.ఈ విష యంలో పంచాయతీ కార్యదర్శి బాధితుడి నుంచి 20 వేలు డిమాండ్ చేయగా,18 వేలకు లంచానికి ఒప్పుకున్నాడు. దీంతో బాధితుడు అవినీతి నిరోధక శాఖ అధికారులను సంప్రదించాడు. బుధవారం గ్రామ పంచాయతీ భవనంలో బాధితుడి నుంచి నగదు తీసుకుంటుండగా కార్యదర్శిని నిజామాబాద్ ఏసీబీ డీఎస్పీ జీ.శేఖర్ గౌడ్ పట్టుకున్నారు.ఈ సందర్భంగా ఏసీబీ డీఎస్పీ మాట్లాడుతూ ప్రజలు ఏ ఒక్క అధికారికి లంచం ఇవ్వకుండా తమ పనులను చట్ట ప్రకారం చేసుకోవాలన్నారు.ఎవరైనా లంచం అడిగితే అవినీతి నిరోధక శాఖ 1064 టోల్ ఫ్రీ నంబర్ కీ కాల్ చేయాలన్నారు.

## విత్తనాలకు సరిపడే

# ఎరువుల అందుబాటులో ఉంచాలి

### - జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

జిల్లా కలెక్టర్ ఆశీష్ సర్వాన్ వ్యవసాయ శాఖ ఉద్యాన వన శాఖ డిఆర్డిఓ ఏపీఓలతో సమీక్ష నిర్వహించడం జరిగింది. సమీక్ష ప్రారంభిస్తూ వ్యవసాయ శాఖ చేస్తున్న పథకాలపై ఆరా తీయడం జరిగింది. జిల్లా వ్యవసాయ అధికారి ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ 2025 కు సంబంధించి వివరాలను కలెక్టర్ విన్నవించడం జరిగింది. జిల్లాలో దాదాపు 5 లక్షల ఎకరాల్లో సాగు జరుగు తుందని అంచనా వరి 318,000 ఎకరాల్లో సోయా 84000 ఎకరాల్లో ప్రతి 34,000 ఎకరాల్లో కంది 21 ఎకరాల్లో మక్కా 50,000 ఎకరాల్లో సాగు అవుతుందని అంచనాతో వాటికి సంబంధించిన విత్తనాలు అలాగే ఎరువులు పురుగుమందులు లభ్యత అవసరం అనే విషయాలపై కలెక్టర్ కు విన్నవించడం జరిగింది. కలెక్టర్ రివ్యూ ప్రారంభిస్తూ విత్తనాలు అలాగే ఎరువులు సరిపడ అందుబాటులో ఉంచాలని అలాగే నకిలీ విత్తనాలు జిల్లాలో ఉండకుండా చూడాలని ,పోలీస్ శాఖ వ్యవసాయ అధికారులతో ఏర్పాటు చేసిన టాస్కోర్స్ టీమ్స్ ప్రతిరోజు తనిఖీలు చేసి ఈ సీజన్లో ప్రత్యేకంగా ప్రతి ఎక్కువగా సాగు చేసే బిచ్కుంద డివిజన్లో ఎక్కువ తనిఖీలు చేపట్టి సంబంధిత సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి రైతులకు నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉంచాలని జిల్లాను నకిలీ విత్తనరహిత జిల్లాగా ఉంచాలని నిర్దేశించడం జరిగింది. అలాగే రైతు బీమా గురించి కూడా రివ్యూ చేస్తూ రైతు బీమా పూర్ పెర్ఫార్మెన్స్ ఉన్న మండలాలు పెద్ద కొడప్గల్ డెత్ రికార్డింగ్ చేయదానికినిఎక్కువ రోజులు ,డాక్యుమెంట్స్ అప్లోడ్ (మిగతా 2లో)



## ఆర్మూర్‌లో బాలింత

# అనుమానస్పద మృతి

### - అత్త ఆడపడుచులే చంపారని ఆరోపణ

### - పెద్ద ఎత్తున తరలివచ్చిన మృతురాలి బంధువులు

### - బందోబస్తు ఏర్పాటు చేసిన పోలీసులు

**సూర్య, ఆర్మూర్ ప్రతినిధి**



ఆర్మూర్ పట్టణంలోని సంతోష్ నగర్ కాలనీలో రెండు నెలల బాలింత అనుమానాస్పద మృతి చెందడంతో, మృతురాలి కుటుంబీకులు, బంధువులు ఆందోళనకు దిగారు. పెద్ద ఎత్తున బాధిత పెద్ద ఎత్తున తరలి రావడంతో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టారు. ఆర్మూర్ పట్టణంలోని రెండవ వార్డు పరిధిలో గల సంతోష్‌నగర్ వడ్డెర కాలనీలో నివాసం ఉంటున్న రెండు నెలల బాలింత మక్కల పూజ(27) అనుమానాస్పద స్థితిలో బుధవారం మృతి చెందింది.మంగళవారం రాత్రి అత్త మక్కల నర్సుతో పూజకు గొడవ జరిగినట్లు తెలిసింది. కాగా మృతురాలి ఆడపడుచు శైలజకు గతంలో వివాహమై విడాకులు తీసుకున్నట్లు సమాచారం. అయితే ఆడపడుచు శైలజ (మిగతా 2లో)



# ఇందిరమ్మ ఇండ్లతో పేదల కళ సాకారం

(మొదటి పేజీ తరువాయి)

ఏ ఒక్క గ్రామంలో ప్రభుత్వ ఇల్లు నిర్మాణం చేయలేదన్నారు. నేను ఎమ్మెల్యే కాకముందు నియోజకవర్గంలో 68 ఊర్లు,తండాల్లో తిరిగాను ఏ ఒక్క ఊర్లో చిన్న ఇటుక కూడా పెట్టలేదని దుయ్యబట్టారు.నియోజకవర్గంలో 3 వేల 450 వందల ఇండ్లు మంజూరైనవని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి శ్రీనివాస్ రెడ్డి లకు ఎల్లారెడ్డి నియోజకవర్గ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. లింగంపేట్ మండలంలో ఏ ఒక్క పేదోడికి అన్యాయం జరగకుండా అధికారులు సహకరించాలన్నారు. నేను నియోజకవర్గంలో గ్రామాలు తిరిగినప్పుడు ప్రత్యక్షంగా పేద వాళ్ళ బాధ చూసిన రేకుల ఇళ్లలోకి పాములు,తేల్లు వచ్చేవాన్నారు.వర్షాలు పడితే రేకుల నుండి నీళ్ళు వచ్చే వన్నారు.కుక్కలు, పందులు,కోతులు ఇంట్లోకి వచ్చి ప్రజలను ఇబ్బంది పెట్టేవన్నారు.కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మా చేతుల మీదుగా ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించడం నా అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు.భూమన్న లాంటి ప్రతి పేదవాడికి అధికారులు సహకరించాలన్నారు. ఇండ్లు రాని పేదలు బాధ పడ వద్దని ఇది ఇంతటితో ఇందిరమ్మ పథకం ఆగదని రెండవ విడత, మూడవ విడత ఇందిరమ్మ ఇల్లు వస్తాయన్నారు. నేను బ్రతికున్నంత వరకు నియోజకవర్గంలో ప్రతి పేదవాడికి ఇండ్లు మంజూరు చేయిస్తానని అన్నారు.ఎన్నారై ఈజీఎస్ పథకం కింద లింగంపేట్ మండలానికి 25 కోట్లు మంజూరు చేసి పనులు చేయించానన్నారు. అనంతరం రైతు వేదికలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు, విద్యుత్ ప్రమాదాల బారిన పడి చనిపోయిన బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరి 5 లక్షల చొప్పున ఎక్స్ గ్రేషియ అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నరేష్,పంచాయతీ ఈవో శ్రావణ్ కుమార్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర నారా గౌడ్,ఎల్లారెడ్డి వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ జొన్నల రాజు,టీపీసిసి మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి రఫీయొద్దిన్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ నగేష్, టౌన్ అధ్యక్షుడు ప్రసాద్ గౌడ్,కాంగ్రెస్ నాయకులు మోహిద్,ఎల్లమయ్య, సుప్పాల రాజు,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

# వాహనదారులు సరియైన వాహన పత్రాలు కలిగి ఉండాలి

## - బోధన్ ఏసిపి శ్రీనివాస్

సూర్య రెంజల్




వాహనదారులు వాహనాలకు సంబంధించిన సరైన పత్రాలను కలిగి ఉండాలని బోధన్ ఏసీపీ శ్రీనివాస్ అన్నారు. బుధవారం రెంజల్ మండలంలోని సాటాపూర్ లో నిజామాబాద్ కమిషనర్ ఆఫ్ పోలీస్ సాయి చైతన్య ఉన్నత ఆదేశాల మేరకు రెంజల్ పోలీస్ స్టేషన్ పరిధిలో కమ్యూనిటీ కాంట్రాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. గ్రామంలో పోలీస్ సిబ్బందితో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం లో పాల్గొనగా 4 ఆటోలు, 80 ద్విచక్ర వాహనాలకు సంబంధించిన పత్రాలు లేకపోవడంతో స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఏసీపీ తెలిపారు. గ్రామంలో ఒక ఇంట్లో అక్రమంగా మద్యం అమ్ముతున్నట్లు సమాచారం మేరకు తనిఖీ చేయగా, 45 బాటిలను కూడా సీజ్ చేయడం జరిగినట్లు ఆయన తెలిపారు. వాహనదారులు వానలకు సంబంధించిన సరైన పత్రాలను వాహనాలు వెంబట ఉంచుకోవాలని, హెల్మెట్లను తప్పనిసరిగా ధరించాలంటూ, ట్రాఫిక్ రూల్స్ ను పాటించాలని, ఇతర రాష్ట్రానికి చెందిన వ్యక్తులు హనుమానస్పదంగా తిరిగినట్లయితే పోలీసులకు సమాచారాన్ని అందించాలని ఏసిపి సూచించారు. ఈ కార్యక్రమంలో బోధన్ రూరల్ సిఐ విజయబాబు, బోధన్ సిఐ వెంకట్ నారాయణ, రుద్రూర్ సీఐ కృష్ణ, బోధన్ సబ్ డివిజన్ లోని పదిమంది ఎస్ఐలు, 80 మంది పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీసీ డిక్లరేషన్ అమలు చేస్తే ముదిరాజులకు మేలు జరుగుతుంది

## - ఆలయ అభివృద్ధికి పది లక్షల రూపాయలు

## - శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ముదిరాజ్

సూర్య,లింగంపేట్



బీసీ డిక్లరేషన్ అమలు చేస్తే ముదిరాజులకు మేలు జరుగుతుందని శాసనమండలి డిప్యూటీ చైర్మన్ ఎమ్మెల్సీ తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు బండ ప్రకాష్ ముదిరాజ్ అన్నారు. ఆయన బుధవారం లింగంపేట మండలంలోని పరుమళ్ళ గ్రామంలో ముదిరాజులు ఆరాధ్య దైవమైన పెద్దమ్మ ఆలయ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమానికి హాజరైనారు. ఇతనితో పాటు ముదిరాజ్ కార్పొరేషన్ రాష్ట్ర అధ్యక్షులు బుర్ర జ్ఞానేశ్వర్ లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి టెంకాయ కొట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ముదిరాజులు ఆదిలాబాద్ నుంచి అలంపురం వరకు గ్రామ గ్రామాన ముదిరాజ్ కులస్తులు పెద్దమ్మ ఆలయాలు నిర్మాణం చేపట్టడం అభినందనీయమన్నారు. పెద్దమ్మ ఆలయాల నిర్మాణానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఆలయాలతో పాటు ముదిరాజ్ కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం చేపట్టు కుంటున్నారన్నారు. పెద్దమ్మ ఆలయం నిర్మాణంతో పాటు సంస్కృతిని చాటేలా వారం రోజులపాటు నియమాలు పాటించి ప్రత్యేక పూజలు చేయాలని ఆయన సూచించారు.పరమల్ల గ్రామంలో విశాలమైన ప్రదేశంలో అమ్మవారి ఆలయం నిర్మాణం చేపట్టడం అందుకు కృషి చేసినటువంటి గ్రామ కమిటీ మరియు గ్రామస్తులనును మండల కమిటీ నాయకులను జిల్లా కమిటీ నాయకులను అభినందించారు.రాష్ట్రంలో 80 శాతం మత్స్య పారిశ్రామిక సహకార సొసైటీలు ముదిరాజులే ఉన్నారన్నారు. కామారెడ్డి జిల్లాలో చాల గ్రామాల్లో ముదిరాజుల సొసైటీలు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. త్వరలోనే మరికొన్ని సొసైటీలు ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా సూచించారు. ఎల్లారెడ్డి నియోజకవర్గంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ముదిరాజులు నియోజకవంలో తమ సత్తా చాటాలన్నారు. పెద్దమ్మ ఆలయ అభివృద్ధికి పది లక్షల రూపాయలు నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు.దశాల వారిగా నిర్మాణం చేపట్టాలని కోవాలని అందుకు ఆలయ అభివృద్ధికి స్థానిక ఎమ్మెల్యేతో పాటు ప్రజాప్రతినిధులు సహకరించాలని కోరారు. పెద్దమ్మ ఆలయ కమిటీ నాయకులు మండల కమిటీ సభ్యులు గ్రామ ముదిరాజ్ కమిటీ కార్యవర్గ సభ్యులు ఆయనకు శాలువకప్పి ఘనంగా సన్మానం చేశారు . కామారెడ్డిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన బీసీ డిక్లరేషన్ వెంటనే అమలు చేస్తే ముదిరాజులకు మేలు జరుగుతుందన్నారు.బీసీడి నుంచి ఏ గ్రూపులకు మార్చాలని హామీ ఇచ్చారని హామీని కచ్చితంగా అమలు చేయాలన్నారు.స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి బీసీ డీ నుంచి ఏ మార్చాలని కొన్ని అడ్డంకుల వలన అది సాధ్యం కాదు లేదన్నారు.రానున్న స్థానిక సంస్థగా ఎన్నికల్లో జనాభా దామాషా ప్రకారము ముదిరాజులకు అవకాశం ఇవ్వాలని ఆయా పార్టీల నాయకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బుర్ర జ్ఞానేశ్వర్ ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ రావు,ఎల్లారెడ్డి మాజీ శాసనసభ్యులు జాజాల సురేందర్, తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిజ్జన రమేష్ ముదిరాజ్,ఓయూ విద్యార్థి నాయకులు అల్లుడు జగన్,రాష్ట్ర నాయకులు బల్ల సత్తయ్య,ఎల్లారెడ్డి ఆర్డీవో మన్నె ప్రభాకర్ ,తెలంగాణ ముదిరాజ్ జిల్లా అధ్యక్షులు బట్టు విట్టల్ ముదిరాజ్,ఎల్లారెడ్డి మున్సిపల్ చైర్మన్ సత్యనారాయణ,లింగంపేట్ మండల అధ్యక్షుడు దాసరి సాయికుమార్,పరుమల్ల గ్రామ ముదిరాజ్ కమిటీ అధ్యక్షులు ఈర్ల శ్రీనివాస్, సాయికుమార్,చంద్రబాబు, సంగమేశ్వర్,కోడ బోయిన శ్రీనివాస్,పముదిరాజ్ కులస్తులు,ఆయా పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విత్తనాలకు సరిపడే ఎరువుల అందుబాటులో ఉంచాలి

(మొదటి పేజీ తరువాయి)

చేయడానికి ఎక్కువ రోజులు అవడం వల్ల సంబంధిత డీటెయిల్స్ అడిగి పెర్ఫార్మన్స్ సరిగా లేకపోతే చర్యలు తీసుకోవాలని నిర్దేశించడం జరిగింది. అలాగే మొన్న మార్చి నుంచి ఇప్పటివరకు జరిగిన అధికవర్షాలు వడగళ్ల వానల వలన పంట నష్టం వివరాలు కూడా అడిగి తెలుసుకోవడం జరిగినది. అవి జిల్లాలో 193 ఎకరాల్లో పంట నష్టం జరిగిందని తెలియజేయగా అవి వాటి వివరాలు వచ్చిన వెంటనే చర్యలు చేపట్టాలని నిర్దేశించడం జరిగింది. వ్యవసాయ శాఖ వ్యవసాయ శాఖ సమీక్ష ముగిసిన వెంటనే హార్టికల్చర్ కి సంబంధించి సమీక్ష ప్రారంభి%తీ%చి ఈ సంవత్సరానికి గాను ఆయిల్ ఫామ్ ఎంత విస్తీర్ణంలో సాగు చేయాలని టార్గెట్ ని మండలాల వారీగా విభజించి వ్యవసాయాధికారి, హార్టికల్చర్ అధికారి అలాగే హిందుస్థాని లివర్ కంపెనీ అధికారి ముగ్గురు సమన్వయంతో ఆ టార్గెట్ ని ఎచీవ్ కావాలనిఆయిల్ పామ్ మొక్కలు 3000 ఎకరాల్లో నాటే విధంగా చర్యలు తీసుకోవాలని దానిపై దిన నివేదికలు సమర్పించాలని ఆర్టికల్చర్ అధికారి గారిని ఆదేశించడం జరిగింది తర్వాత డిఆర్డిఓ గారి ద్వారా ఆర్టికల్చర్ మరియు ఎన్ఆర్ఈజీ అనుసంధానమైన పండ్ల తోటల పెంపకానికి ఉన్న పథకాల వివరాలు కూడా తెలియజేయడం జరిగింది ఇవన్నీ కూడా ఏపీఓ అగ్రికల్చర్ ఆఫీసర్ అలాగే ఆర్టికల్చర్ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని సూచించడం జరిగింది. అలాగే ఫామ్ పాండ్స్ మరియు బోర్వెల్ రీఛార్జ్ స్ట్రక్చర్స్ గురించి కూడా అగ్రికల్చర్ ఆఫీసర్స్ అలాగే %ూరాం% కూడా సమన్వయంతో రైతుల ఐడెంటిఫికేషన్ చేసి పని ప్రారంభించాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మరియు జిల్లా వ్యవసాయ అధికారి మరియు డిఆర్డిఓ గారు మరియు హార్టికల్చర్ అధికారి వ్యవసాయ అసిస్టెంట్ డైరెక్టర్లు అగ్రికల్చర్ ఆఫీసర్లు హార్టికల్చర్ అధికారులు మరియు ఏపీవోలు హిందుస్థాన్ లివర్ కంపెనీ ప్రజలలో పాల్గొన్నారు.

# ఆర్మూర్‌లో బాలింత అనుమానస్పద మృతి..

(మొదటి పేజీ తరువాయి)



సంతోష్ నగర్ కాలనీలో అద్దెకు ఉంటున్నట్లు తెలిసింది. బుధవారం పూజ అనుమానాస్పద మృతి చెందడంతో అత్త నర్సు ఆడబిడ్డ ఇద్దరు కలిసి చంపేసి ఉంటారని వడ్డెర కాలనీలో వదంతులు వ్యాపించాయి. విషయం తెలుసుకున్న తొర్లికొండ వడ్డెర కాలనీకి చెందిన మృతురాలి తల్లిదండ్రులు బంధువులు పెద్ద ఎత్తున సంఘటన స్థలానికి తరలివచ్చారు. మా కూతురు పూజను అనవసరంగా చంపేశారని ఆరోపిస్తూ అత్త మొక్కల నర్సు ఇంటిపై దాడికి యత్నించారు. అనుమానాస్పదంగా మృతి చెందిన సంఘటన సమాచారం తెలుసుకున్న ఆర్మూర్ ఏసిపి వెంకటేశ్వర రెడ్డి సంఘటన స్థలానికి చేరుకున్నారు. అక్కడ తిరుపతిలో కనుక పోలీసులు అడ్డుకోవడ ంతో ఇరువర్గాల మధ్య తోపులాట జరిగింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆర్మూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కాగా పృతురాలి భర్త మొక్కల సాయిలు బతుకుదెరువు కోసం 20 రోజుల క్రితం దుబాయ్ దేశం వెళ్లాడు. మృతురాలికి నాలుగు సంవత్సరాల కూతురు, సంవత్సరం లోపు కుమారుడు ఉన్నారు.

# మోక్ష హాస్పిటల్ ప్రారంభోత్సవం సందర్భంగా ఉచితంగా రక్త పరీక్షలు డాక్టర్ వీరభద్ర స్వామి

సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి



కామారెడ్డి పట్టణంలోని గోదాము రోడ్డులో గల జనరల్ డయాబెటిక్ క్రిటికల్ కేర్ మోక్ష హాస్పిటల్ , ప్రధానోత్సవం సందర్భంగా మే 20వ తేదీ నుండి మే 31 వ తారీకు వరకు 12 రోజులు పాటు ఉదయం 9:30 నుండి సాయంత్రం నాలుగున్నర వరకు ఉచితంగా ల్యాబ్ టెస్టులు చేయనున్నట్లు ఆసుపత్రి జనరల్ ఫిజీషియన్ డాక్టర్ వీరభద్రస్వామి ఒక ప్రకటనలో పేర్కొన్నారు బ్లడ్ గ్రూప్ థైరాయిడ్ రక్తపరీక్షలు కిడ్నీ పరీక్షలు కొలెస్ట్రాల్ పరీక్షలు షుగర్ ఈసీజీ పరీక్షలు తదితర పరీక్షలు ఉచితంగానే చేస్తామని వారు పేర్కొన్నారు.

# హక్కుల సాధన జరిగే వరకూ మీ వెంటే ఉంటా

**- టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు సుమన్ కుమార్**

**సూర్య, ఆర్మూర్ ప్రతినిధి**



సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేస్తూ ఉద్యోగుల వెంటే ఉంటానని టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు నాశెట్టి సుమన్ కుమార్ అన్నారు. ఆర్మూర్ పట్టణంలో గల టీఎన్జీవో యూనిట్ కార్యాలయంలో ఆర్మూర్ అధ్యక్ష కార్యదర్శులు కుంట శశికాంత్ రెడ్డి, విశాల్ అధ్యక్షతన బుధవారం జరిగిన కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా టీఎన్జీవో అధ్యక్ష కార్యదర్శులు సుమన్ కుమార్ నేతి కుంట శేఖర్ లు హాజరై మాట్లాడారు. ఉద్యోగుల ందరూ ఉద్యోగ కార్యచరణను అమలు చేయుట కు కృషి చేయాలి అన్నారు. ఏ శాఖలోనైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. విధి నిర్వహణలో ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూనే ఉద్యోగ సంఘాలకు సేవలందించినప్పుడే మనమందరం సంఘటితమై సమస్యల పరిష్కారానికి కృషి చేసిన వారమవుతా మన్నారు. అదేవిధంగా ఎంప్లాయిస్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్ కార్యదర్శి ముజీబ్ ల నేత్రత్వంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగుల సమస్యలపై స్పందిస్తూ పెండింగ్ సమస్యలపై ఉద్యమ కార్యాచరణ ఇదివరకే ప్రకటించినప్పటికీ దాయాది దేశాల మధ్య ఏర్పడ్డ దృష్ట్యా ఉద్యమ కార్యచరణ కొన్ని మార్పులు చేర్పులు చేయడం జరిగిందన్నారు. ఉద్యోగుల హక్కుల సాధన కోసం పోరాటం చేస్తూ నీ వెంటే ఉంటానని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో రాష్ట్ర కార్యదర్శి పోలా శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు హతిక్, జిల్లా జాయింట్ సెక్రటరీ జాఫర్ హుస్సేన్, కోశాధికారి దినేష్ బాబు, మారుతి, సృజన్ కుమార్, సుధాకర్, స్వామి, సునీల్, మచందర్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి యువత రాజీవ్ గాంధీని ఆదర్శంగా తీసుకోవాలి

**సూర్య- బిక్కనూర్**



నేటి యువత మాజీ దేశ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీని ఆదర్శం గా తీసుకోవాలని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి చెప్పారు. బుధవారం ఆయన వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ వద్ద ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఐటి అభివృద్ధికి రాజీవ్ గాంధీ చేసిన సేవలు మరువలేని వన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమ్ రెడ్డి, జిల్లా కిసాన్ సెల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుంట లింగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్యాల సుదర్శన్, మాజీ వైస్ ఎంపీపీ తాటిపాముల లింబాద్రి, పార్టీ పట్టణ అధ్యక్షుడు అందే దయాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ మహిపాల్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీరామ్ వెంకటేష్, పార్టీ సీనియర్ నాయకులు నీలా ఆంజనేయులు, కర్నాల శ్రీనివాస్, కోక స్వామి, సిద్ధి రాములు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## గంగపుత్ర సంఘ భవన నిర్మాణానికి స్లాబ్ పనులు పూర్తి

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని జంగంపల్లి గ్రామ గంగపుత్ర సంఘ భవనం నిర్మాణా నికి బుధ వారం ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి సొంత నిధులతో వేయించిన స్లాబ్ పనులు బుధవారం పూర్త య్యాయి. ఈ సందర్భం గా ఎన్నికలకు ముందు ఇచ్చిన మాట ప్రకారం స్లాబ్ నిర్మాణ పనులు పూర్తి చేయించినందుకు సంఘ సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజేపి మండల ఇంఛార్జి ఏనుగు శ్రీదర్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి అత్తెల్లి తిరుమలేష్, గ్రామ అధ్యక్షులు కుమ్మరి నరేందర్, కమ్మరి ప్రవీణ్, లింగారెడ్డి,జైపాల్ రెడ్డి, రంజిత్, చంద్రం,గంగపుత్ర సంఘం సభ్యులు పాల్గోన్నారు.

## రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయం

**సూర్య - బాన్సువాడ**



మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు అన్నారు. పట్టణంలో రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ అధ్యక్షుడు ఖలేఖ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అసద్, జిల్లా యువజన అధ్యక్షు డు మధుసుధన్ రెడ్డి, సొసైటీ అధ్యక్షుడు కృష్ణరెడ్డి, నార్ల సురేష్, రవీందర్, అఫ్రోజ్, గోపాల్ రెడ్డి, కొయ్య గుట్ట గాజుల రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇండ్లు లేని పేదవారి కోసమే ఇందిరమ్మ ఇండ్ల పథకం

**- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్**

**సూర్య నిజాంసాగర్**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా ప్రవేశపెట్టిన ఇందిర మ్మ ఇండ్ల పథ కం ఇండ్లు లేని పేదవారి కోసం ప్రవేశ పెట్టింది అన్నారు. బుధవా రం మండలంలోని అచ్చం పేట్, మల్లూరు, మల్లూరు తాండ బ్రాహ్మణపల్లి గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలను ఆయన అందజేశారు.ఆయా గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేసి కొబ్బరికాయ కొట్టి ఇండ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన ప్రతి ఒక్క లబ్ధిదారుడు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించు కోవాలన్నారు. గ్రామాల్లో అర్హత ఉన్న ప్రతి ఒక్క లబ్ధిదారుడికి ఇందిరమ్మ ఇండ్లను ఇస్తామన్నారు. ఇల్లు లేని ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదలకు సంక్షేమ ఫలాలు అందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు ఎంపీడీవో గంగాధర్, లక్ష్మయ్య, మంద బలరాం, బంగ్ల ప్రవీణ్, విట్టల్ అంజయ్య రాము రాథోడ్,లతోపాటు ఆయా గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాణ్యతతో రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలి

**సూర్య- బాన్సువాడ**



రోడ్డు నిర్మాణ పనులు నాణ్య తతో చేపట్టాలని ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. వర్ని మండలం హుమ్నాపూర్ గ్రామం నుంచి ఆఫందీఫారం వరకు సిఆర్ఆర్ గ్రాంట్ రూ. 50 లక్షలతో నిర్మించనున్న మెటల్ రోడ్డుకు బుధవారం భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి, వర్ని మార్కెట్ కమిటీ చైర్మన్ సురేష్ బాబా తదితరులు పాల్గొన్నారు.

## జమాత్ ఖానా గ్రౌండ్ లో వ్యక్తి పై కత్తి తో దాడి

**సూర్య - మోపాల్,**



నిజామాబాద్ నగరంలోని ఒకటో టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల కొజ్జా కాలనిలో వ్యక్తి పై గత రాత్రి దాడి జరిగింది. వివరాల్లోకి వెళ్తే మంగళవారం రాత్రి 10గంటల ప్రాంతంలో గుర్తు తెలియని వ్యక్తులు షబాజ్ అనే యువకుడి తమ్ముడిని షేక్ అక్బర్ ను ఆటోలో బలవంతంగా తీసుకెళ్లి కొట్టారు ఈ వివాదం జరుగుతుండగా, షబాజ్ గొడవను ఆపడానికి కొజ్జా కాలనిలో జమాత్ ఖానా గ్రౌండ్ కు వెళ్ళాడు. ఆకస్మాత్తుగా లడ్డా అనే వ్యక్తి జంబియా కత్తి తో షబాజ్ పై దాడి చేశారు. ఈ దాడి లో షబాజ్ ఛాతి పై గాయమైంది. షబాజ్ కుటుంబ సభ్యులు అతన్ని చికిత్స కోసం ప్రభుత్వ అస్పత్రికి తరలించారు. పోలీసులు సంఘటన స్థలాన్ని సందర్శించి కత్తిని స్వాధీనం చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు.

## వ్యాక్సియేషన్ ప్రక్రియను పరిశీలించిన హెచ్ ఈ ఓ

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రం లోని ఒకటవ ఆరోగ్య ఉప కేంద్రాన్ని ఆరోగ్య విస్తీర్ణ అధికారి బుధవారం వ్యాక్సియేషన్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా చిన్నారులకు అందిస్తున్న టీకాల వివరాలను చిన్నారుల తల్లిదండ్రులను అడిగి తెలుసు కున్నారు. క్రమం తప్పకుండా ఆరోగ్య సిబ్బంది సలహా మేరకు చిన్నారులకు టీకాలు వేయించాలని తల్లిదండ్రులకు వివరించారు. వ్యాక్సియేషన్ వేయిం చుకొని చిన్నారులను గుర్తించి ఈనెల 28వ తేదీ లోపు టీకాలు వేయించా లని ఆరోగ్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది సతీష్, శ్యామల, ఆశా కార్యకర్తలు సంతోషి,సుకన్య ఉన్నారు

## బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**- డీఈవో రాజు**

**సూర్య- బిక్కనూర్**



ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాల లలో అన్ని రకాల వసతు లు కల్పించడం జరిగింద ని, ఈ విషయాన్ని విద్యా ర్థుల తల్లిదం డ్రులకు వివరించి ప్రభుత్వ పాఠశా లలోని చదివించే విధంగా బడిబాట కార్యక్ర మాన్ని మండలంలోని అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు నిర్వహించి పెద్ద ఎత్తున విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని జిల్లా విద్యాధికారి రాజు ఉపాధ్యాయులకు సూచి ంచారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశా లలో సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎం ఓ వేణు, మండల విద్యా వనరుల అధికారి రాజా గంగారెడ్డి, మండల నోడల్ అధికారి శ్రీనాథ్, మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు, సి ఆర్ పి వైద్య సంపత్ సిబ్బంది ఉన్నారు

## మూడవరోజు శత చండి మహా యజ్ఞం

**సూర్య రెంజల్**



మండలంలోని కందకుర్తి త్రివేణి సంగమ గోదావరి నది ఒడ్డున నిర్మించిన శ్రీ సీతారామ దమ్ సంత్ ఆశ్రమ నందు శనీశ్వరా లయ వార్షికోత్సవం పురస్కరించు కొని గత మూడు రోజుల నుండి యజ్ఞ హెూమ మహా కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈనెల 19 తేదీ నుండి తొమ్మిది రోజులపాటు వార్షికోత్సవం సందర్భంగా వివిధ కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని శ్రీ సీతారాం త్యాగి మహా రాజ్ తెలిపారు. కందకుర్తి త్రివేణి సంగమం గోదావరిలో పుణ్య స్నానాన్ని ఆచరించి, భక్తులు ఆలయంలో చేపడుతున్నటువంటి కార్యక్రమం లో పాల్గొని భగవంతుని అనుగ్రహం పొందాలన్నారు. అనంతరం భక్తుల సౌకర్యార్థం మేరకు అన్న ప్రసాద అందజేయటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ స్వామీజీలు, వేద పండితులు, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

## వివాహ కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు



**సూర్య నిజాంసాగర్**

జుక్కల్ నియోజకవర్గం లోని పలు గ్రామాల్లో బుధవారం జరిగిన వివాహ వేడుకల కార్యక్ర మాల్లో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు పాల్గొన్నారు. వివాహ వేడుకల్లో పాల్గొన్న ఆయన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు నిజాంసాగర్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్, పిట్లం మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయ కులు అడ్వకేట్ రాంరెడ్డి,గుర్రపు శ్రీనివాస్, రామా గౌడ్ ,బంగ్లా ప్రవీణ్, జగన్,జీవన్, లతోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# పేదోడిసొంత ఇంటి కల ను నెరవేరుస్తున్న ఎమ్మెల్యే మదన్మోహన్

## - వెల్లుట్ల పేట గ్రామంలో భూమి పూజ చేసిన ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు కొయ్యల రాజా గౌడ్

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి నియోజకవర్గం, లోని గత కొన్ని సంవత్సరాల నుండి ఎల్లారెడ్డి నియోజకవర్గ పేదల సొంత ఇంటి కల కలగానే మిగిలిపోయి ంది. గత ప్రభుత్వ పాలకుల అసమర్థ పాలన వల్ల ఎల్లారెడ్డి నియోజకవర్గానికి ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కూడా నిర్మించలేదు.కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 15 నెలల వ్యవధిలోనే నియోజకవర్గానికి 3500 డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఎమ్మెల్యే మదన్మోహన్ మంజూ రు చేశారనీ ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు కొయ్యల రాజా గౌడ్ బుధవారం అన్నారు అందులో భాగంగా ఎల్లారెడ్డి మండలంలోని



వెల్లుట్లపేట గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇందిరమ్మ కమిటీ సభ్యులు భూమి పూజ చేసారు అనంతరం ఇంద్రమ్మ కమిటీ అధ్యక్షులు కొయ్యల రాజా గౌడ్ మాట్లాడుతూ ఇంద్రమ్మ ఈళ్ల కు భూమి పూజ చేసినందుకు చాలా ఆనందంగా ఉందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు కర్రి చెవుల రాజు యాదవ్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు పెంట అంజయ్య, మాట్లాడుతూ ఎమ్మెల్యే మదన్మోహన్ ఆశిస్తులతో పేదవారు తమ సొంతింటి కలను నెరవేర్చుకుం టున్నారని వారు తెలిపారు ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ చేసినందుకు చాలా ఆనందంగా ఉందని వారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు కు ధన్యవాదాలు తెలిపారు, ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సుతారి సాయిలు, గణపతి, పంచాయితీ సెక్రటరీ ప్రసాద్, ఐకెపి ఏపిఎం ప్రసన్న లక్ష్మి, గ్రామస్తులు పాల్గొన్నారు

# భారత మాజీ ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీ 34 వ వర్ధంతి

## - నివాళులర్పించిన కాంగ్రెస్ శ్రేణులు

**సూర్య కమ్మర్ పల్లి**



కమ్మర్ పల్లి మండలం కేంద్రం లో బుధవారం రోజున మాజీ భారత ప్రధాని రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అతని విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పిం చరూ, అనంతరం అతను భారత దేశానికి చేసిన కృషి, సేవలు, త్యాగ పోరాటాల ను మరియు సాంకేతిక రంగాన్ని భారతదేశానికి పరిచయం చేసింది, ఆధునిక భావాలు కలిగిన వారు అని రాజీవ్ గాంధీని స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సుంకేట రవి, బుచ్చన్న, నిమ్మ ప్రసాద్, దీపక్,మాజీ ఉపసర్పంచ్ గంగారాం,తమిమ్ మరియు పార్టీ నాయకులు పాల్గొన్నారు..

# సింగిల్ విండో సొసైటీ ఇన్చార్జ్ సీఈవో నియామకం

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రంలోని స్థానిక సింగిల్ విండో సొసైటీ ఇన్చార్జ్ సీఈవోగా కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న రవికిరణ్ ను నియమి స్తూ సొసైటీ డైరెక్టర్లు తీర్మానం చేశారు. బుధవారం సింగిల్ విండో సొసైటీ కార్యాల యంలో సొసైటీ చైర్మన్ గంగల భూమయ్య అధ్యక్షతన పాలకవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సొసైటీ సీఈఓ గా ఉన్న నరసింహులు డి సి ఓ రెండు రోజుల క్రితం సస్పెండ్ చేయడంతో ఇంచార్జ్ సీఈఓ గా రవికిరణ్ నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షుడు ముచ్చర్ల రాజిరెడ్డి, సొసైటీ డైరెక్టర్లు మహిపాల్ రెడ్డి, అంబల్ల మల్లేశం, బచ్చాగారి నరసింహులు, మద్దూరి నర్సింలు, ఉప్పరి సాయిలు, జేపీ వెంకట్ గౌడ్, అందె జయమ్మ ఉన్నారు

# వివాహ శుభకార్యంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని తిప్పాపూర్ గ్రామా నికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు వంగేటి రాజిరెడ్డి కుమారుని వివాహం బుధవారం జరిగింది. ఈ వివాహ శుభకార్యా నికి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే వెంటా సింగిల్ విండో సొసైటీ చైర్మన్ ఏనుగు వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు దాయారి సాయిరెడ్డి, మాజీ సింగిల్ విండో సొసైటీ చైర్మన్ నర్సారెడ్డి, నాయకులు ఏనుగు రమేష్ రెడ్డి, వంగేటి దుర్గారెడ్డి, పార్టీ గ్రామ అధ్యక్షుడు ధర్మగళ్ళ రాజయ్య పార్టీ నాయకులు ఉన్నారు

# వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ జడ్పీ చైర్మన్

**సూర్య నిజాంసాగర్**



మహమ్మద్ నగర్ మండల కేంద్రంలో బుధవారం జరిగిన వివాహ వేడుక కార్యక్రమంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ దఫేదా రు రాజు పాల్గొన్నారు. వివాహ వేడుకల్లో పాల్గొన్న ఆయన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు గున్కుల్ సొసైటీ చైర్మన్ వాజిద్ అలీ, మాజీ ఎంపీపీ గంగారెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సాదుల సత్యనారాయణ, మాజీ సర్పంచ్ సంగమేశ్వర్ గౌడ్,మహమ్మద్ నగర్ ఎంఈఓ అమర్ సింగ్, మోతే రామా గౌడ్, మహేందర్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# పెళ్లి సంబంధాలు కుదరడం లేదని ఆవేదన

## - గడ్డి మందు తాగి ఆత్మహత్య

**సూర్య కమ్మర్‌పల్లి**



కమ్మర్ పల్లి మండలం ఇనాయాత్ నగర్ గ్రామానికి చెందిన జక్కుల రాజ్ కుమార్ వయస్సు 23 తండ్రి రాజన్న యొక్క కుమారుడు గత కొన్ని రోజుల నుండి పెళ్లి సంబంధాలు కుదరడం లేదని తీవ్ర ఆవేదన అందలోనకు గురై జీవితం పై విరక్తి చెందిన రాజకుమార్ మనస్తపంతో తేదీ 19.05.25 సోమవారం రోజున సాయంత్రం సమయంలో సొంత ఇంట్లోనే గడ్డి మందు తాగడంతో కూటింబికులు అతన్ని గమనించి చికిత్స నిమిత్తం నిజామాబాద్ మనోరమ హాస్పిటల్లో చేర్పించగా చికిత్స పొందుతూ బుధవారం రోజున మృతి చెందాడు. మృతిడి తండ్రి రాజన్న దరఖాస్తు ఇవ్వగ కేసు నమోదు చేసి పంచనామా నిర్వహించినట్లు కమ్మర్ పల్లి ఎస్ఐ అనిల్ రెడ్డి తెలిపారు.

# నిజాంసాగర్ ప్రాజెక్టు పై పర్యాటకుల సందడి

**సూర్య నిజాంసాగర్**



నిజాంసాగర్ ప్రాజెక్టు పై బుధవాం౦ం పర్యాటకుల సందడి నెలకొంది. ప్రాజె క్టు అందాలను తిలకించడా నికి పర్యా టకులు అధిక సంఖ్యలో తరలి రావడం తో ప్రాజెక్టుపై ఎక్కడ చూసినా పర్యాట కుల సందడి నెలకొంది. పాఠశాలలకు సెలవులు కావడంతో తల్లిదండ్రులు తమ పిల్లలతో కలిసి కుటుంబ సమేతంగా తరలి వస్తున్నారు. ప్రాజెక్టుపై గుల్లస్తు వద్ద పచ్చని చెట్ల మధ్య గార్డెన్లో స్వచ్ఛమైన చల్లని గాలి వీస్తూ ఉండడంతో ఆహ్లాదకరమైన వాతావరణం లో పర్యాట కులు రోజంతా ఉత్సాహంగా ఉల్లాసంగా గడిపారు.గతంలో ప్రాజెక్టు వద్ద బోటు ఉండేది ఆ బోటులో ప్రాజెక్టు నీటిలోపర్యాటకులు షికారు చేస్తూ ఎంజాయ్ చేసేవారు. ప్రస్తుతం ప్రాజెక్టు వద్ద బోటు లేకపోవడంతో పర్యాటకులు నిరాశ చెందుతున్నారు. పర్యాటక కేంద్రమైన నిజాంసాగర్ ప్రాజెక్టు వద్ద బోటును ఏర్పాటు చేయాలని పర్యాటకులు కోరుతున్నారు. ప్రాజెక్టును చూడడానికి వచ్చిన పర్యాటకులు సాయంత్రం వర్షం కురియడంతో తడిసిపోయి ఇబ్బందులు పడ్డారు. వర్షం కురిసినప్పుడు పర్యాటకులు తడవకుండా ఉండేందుకు రేకుల షెడ్లు ఏర్పాటు చేయాలని పర్యాటకులు కోరుతున్నారు.

# పూజలు మన సాంప్రదాయాలకు ప్రతిబింబం

## -ఎమ్మెల్యే మదన్ మోహన్ రావ్

**సూర్య,లింగంపేట్**



పూజలు మన సాంప్రదాయాలకు ప్రతిబింబమని ఎల్లారెడ్డి నియోజక వర్గ ఎమ్మెల్యే మదన్మోహన్ రావ్ అన్నారు.బుధవారం లింగంపేట్ మండలంలోని పరిమళ గ్రామంలో పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరై భక్తుల అందరితో కలిసి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి ఆధ్యాత్మిక మహోత్సవాలు గ్రామ ప్రజల్లో ఐక్యతను పెంపొందిస్తాయన్నారు.పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో పరమళ్ళ గ్రామ ప్రజలు శాంతి సమృద్ధులతో ఎదగాలని కోరుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర నారా గౌడ్, ముదిరాజ్ రాష్ట్ర జిల్లా,మండల నాయకులు, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మహిళా నాయకులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి ఇసుక కమిటీ సమావేశం

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



డిస్ట్రిక్ట్ లెవల్ సాండ్ కమిటీ సమావేశము బుధవారం రోజున జిల్లా కలెక్టరు ఆశిష్ సాంగ్వాన్ అధ్యక్షతన జరిగింది. ఇట్టి సమావేశములో హస్గుల్, కుర్లా గ్రామాలకు స్టానిక అవసరాలకు ఇసుక లభ్యత , దాని పర్యావరణ అనుమతులు, మట్టికీ కనీస పరిమాణము లో స్థానిక అవసరాలకు తహసిల్దారులకు అనుమతి ఇచ్చి సులబమైన పద్దతి మరియు ఇసుక రవాణా నియంత్రించడం లో చెక్ పోస్టులు పెట్టేందుకు కావలసిన ఏర్పాట్ల గురించి మొదలగునవి చర్చించడము జరిగింధి. ఈ సమావేశములో అదనపు కలెక్టర్ వి. విక్టర్ అదనపు కలెక్టర్, కె.ఎన్. రెడ్డి, అడిషనలు S.P, నాగేశ్, సహాయ సంచాలకులు గనులు మరియు భూగర్భ శాఖా (ఇంచార్జ్), సతీశ్ యాదవ్, జిల్లా భూజల శాఖా, సాలుమాను, ఇ.ఇ. ఇరిగేషన్ శాఖా, శ్రీనివాస్ మరియు ఇతర అదికారులు తదితరులు పాల్గొన్నారు.

# SFI పట్టణ నూతన కమిటీ ఎన్నిక

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**




భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ ఎఫ్ఐ) కామారెడ్డి పట్టణ నూతన కమిటీని ఎన్నుకున్నట్లు జిల్లా కార్య దర్శి ముదాం అరుణ్ ఒక ప్రకటన లో తెలిపారు. కామారెడ్డి పట్టణ నూతన అధ్యక్షుడిగా ఎస్ నితిన్ కార్యదర్శిగా కె రాహుల్ ఉపాధ్యక్షులుగా నవీన్ సాయి తేజ సహాయ కార్యదర్శులు గా శ్రీకాంత్ , సాయి ప్రకాష్ గౌడ్ కమిటీ సభ్యులుగా జ్ఞానేశ్వర్ అశోక్ అశోక్ మహేష్ సన్నీ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భం గా నూతనంగా ఎన్నికైన పట్టణ అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడు తూ కామారెడ్డి పట్టణంలో విద్యార్థుల ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. ఎస్ఎఫ్ఐ బలోపేతానికి కృషి చేస్తామని మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు.

# యుద్ధ గీతం పుస్తకం భేష్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



యుద్ధ గీతం దీర్ఘ కవిత లో సామాజిక సమస్యల అనేక పరిష్కార మార్గాలు ఉన్నాయ ని ఈ పుస్తకంలోని కవితలు ఆలోచింప చేస్తున్నాయని రచయిత గఫూర్ శిక్షక్ రాసిన ప్రతి పుస్తకం సామా న్యునికి అండగా నిలుస్తూ చైతన్య బాటలో నడిపించేందుకు కృషి చేస్తున్నదనిఆధ్య కళ. వ్యవస్థాప కులు ప్రముఖ కవి రచయిత పరిశోధకులుఆచార్య జయధీర్ తిరుమల రావు గఫూర్ శిక్షక్. ను అభినందించారు.బుధవారం హైదరాబాదులోని జయ ధీర్ నివాసంలో ఆయనను కలిసి యుద్ధ గీతం పుస్తకాన్ని గఫూర్ శిక్షక్ అందించారు.ఈ సందర్భంగాఅయన అభినంది ంచారు.ఆయన వెంట తె ర వే రాష్ట్ర అధ్యక్షులు కొండి మల్లారెడ్డి ఉన్నారు.

## పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలకు అండగా ఉంటా జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు

**- నియోజకవర్గ అభివృద్ధి నా లక్ష్యం - ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి**

**సూర్య నిజాంసాగర్ -**

కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు తాను అండగా ఉంటానని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు అన్నారు.బుధవారం దొంగ్లీ మండలం కుర్ల గ్రామంలో నియోజకవర్గస్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముందుగా దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఈ సమావేశంలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అర్హులైన ప్రతి పేద.కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు సంక్షేమ ఫలాల గురించి ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని ఎవరు అధైర్య పడవద్దు అని అన్నారు. రాజీవ్ యువ వికాసం



పథకం ద్వారా అర్హులైన నిరుద్యోగ యువకులకు ఉపాధి కల్పిస్తామన్నారు. గత 15 సంవత్సరాలుగ జుక్కల్ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే గెలవకపోయినా కష్టకాలంలో కూడా పార్టీ జెండా ఇ దవకుండా బిఆర్ఎస్ నాయకుల అరాచకాలను, దౌర్జన్యాలను ఎదుర్కొంటూ ప్రాణాలకు తెగించి పోరాటం చేస్తూ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి, తనను ఎమ్మెల్యేగా గెలిపించడమే కాకుండా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటులో భాగం అయినందుకు తాను ఎప్పుడూ జుక్కల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు రుణపడి ఉంటాను అన్నారు. తాను గెలిచినప్పటినుండి నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నానని నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన లక్ష్యమన్నారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు, అనుగుణంగా పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలకు తాను అండగా ఉంటాను అన్నారు. కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయి నుండి సంస్థాగతంగా బలోపేతం చేసుకోవాలని, ప్రతిపక్షాల దుష్ప్రచారాలను కార్యకర్తలు తిప్పి కొట్టాలన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన అనతి కాలంలోనే అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో కామారెడ్డి డిసిసి అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు సత్యనారాయణ గౌడ్, వేణుగోపాల్ యాదవ్ లతోపాటు జుక్కల్ నియోజకవర్గం లోని అన్ని మండల పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు,ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇటుక బట్టి యజమానులు అంతరాష్ట్ర కార్మికులను ఇబ్బందులు పెట్టొద్దు పెడితే చట్టరీత్య చర్యలు, ఇటుక బట్టి సీజ్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

జిల్లాలో దాదాపు 22 25 ఇటుక బట్టీలు నిర్వహిస్తున్న యజమానులు అంతరాష్ట్ర నుండి కూలీలను తీసుకొని వచ్చి వాళ్లకు సరైన సమయంలో డబ్బులు ఇవ్వకుండా పూర్తి స్థాయిలో వారితో పని చేయించుకుంటూ వారి ఆరోగ్యాలు సరిగా లేకున్నా ఇబ్బందులకు గురిచేస్తున్న ఇటు కాబట్టి యజమానులకు ప్రభుత్వం ఒక జలక్ ఇచ్చింది తేదీ 21 రోజు వచ్చిన ఫిర్యాదు మేరకు కేకేఎస్ ఇటుక బట్టి గూడెం గ్రామంలో గల ఈ బట్టి కామారెడ్డి జిల్లా నందు అధికారులు వెళ్లి తనిఖీ చేయడం జరిగింది . అందులో సంబంధిత అంతరాష్ట్ర వలస కార్మికులు 12 మంది ఒరిస్సా కార్మికులను గుర్తించడం జరిగిందని ట్రాన్స్పోర్ట్ అధికారులు తెలిపారు వారిని విచారించగా మేము మా సొంత గ్రామాలకు వెళ్లడానికి సిద్ధంగా ఉన్నామని ఫిర్యాదు చేయడమైనది యజమానిని విచారించగా తాను వారిని తిరిగి వాళ్ళ స్వగ్రామాలకు పంపాలని సిద్ధంగా ఉన్నానని తెలిపారు కార్మికులకు రావాల్సిన మిగిలిన జీతాలు యజమాని నుండి ఇప్పించడం జరిగింది . కార్మికులకు తమ సొంత గ్రామాలకు తిరిగి పంపించడమైనది. M/skks ఇటుక బట్టి యజమానిపై అంతరాష్ట్ర వలస కార్మికుల చట్టం కింద చర్యలు తీసుకోవడమైనదని అట్టి ఇటుక బట్టి కార్యకలాపాలు నిలిపివేయాలని ఆదేశించిన ఆదేశించడమైనది దీనిలో సహాయ కార్మిక కమిషనర్ కామారెడ్డి సహాయ కార్మిక అధికారి కరీముద్దీన్ కామారెడ్డి తహసిల్దార్ జనార్ధన్,, కామారెడ్డి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ దేవన్పల్లి రాజు, జిల్లా బాలల పరిరక్షణ అధికారిని కామారెడ్డి మొదలైన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంక్రోచ్మెంట్ నేపంతో శివాలయం ప్రహరీ గోడ ధ్వంసం చేసిన మున్సిపల్ అధికారులు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి పట్టణ మున్సిపల్ పరిధిలో స్థానిక గాయత్రి నగర్ లో గల నూతనంగా నిర్మించిన మంగళ గౌరీ సమేత మరకత మహా లింగేశ్వర స్వామి దేవాలయం ఈ మధ్యనే ప్రతిష్టాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. డబ్బులు చెందాలు లేక ప్రహరీ గోడ నిర్మాణం ఆలస్యం కావడంతో అయినప్పటికీ తలా కొంత చందా వేసుకొని ప్రహరీ గోడ నిర్మాణం పనులు ప్రారంభించారు గజ స్తంభానికి ఇబ్బంది అవుతుందని కొద్దిగా ముందర జరిగే ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టడంతో మున్సిపల్ అధికారులు పనుల ఆపివేయాలని ఆదేశాలు జారీ చేశారు.. అయినప్పటికీ ఆలయ కమిటీ ప్రహరీ గోడ నిర్మించడంతో బుధవారం రోజున ఉదయం తెల్లవారేసరికి జెసిబి తో మున్సిపల్ అధికారులు ప్రహరీ గోడలను ధ్వంసం చేశారు. విషయం తెలుసుకున్న ఆలే కమిటీ సిబ్బంది ఆగ్రాహ వేశాలకు లోనయ్యారు. మున్సిపల్ సిబ్బంది అదే రోజు నోటీస్ అంటించి అదేరోజు ధ్వంసం చేయడం ఇంతవరకు సమంజసం అని ఆలయ ప్రతినిధులు ప్రశ్నిస్తున్నారు. ఈ విషయమై స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ నన్ను సంప్రదిస్తామని వారు తెలిపారు. పట్టణంలో ఎన్నో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నప్పటికీ వాటిని పట్టించుకోకుండా పదిమంది వచ్చి పోయి ఒక దేవాలయాన్ని సంబంధించిన ప్రహరీ గోడ విషయంలో ఇంత ఇబ్బందులు చేయడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. ఈ విషయమై అన్ని ఎందుకు సంఘాలు ఏకమై అవసరమైతే జిల్లా కలెక్టర్ ను జిల్లా ఎస్పీ ని సంప్రదిస్తామని ఆరోజు ఈ సందర్భంగా తెలియజేశారు.

## అమృత మిత్ర ఉపాధి మీ చెంత

**- మున్సిపల్ కమిషనర్ మహేష్**

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మున్సిపాలిటీ పరిధిలో పెద్ద చెరువు దగ్గర అమృత్ మిత్ర 2.0 కార్యక్రమం ను బుధవారం మున్సిపల్ కమిషనర్ మహేష్ ఏర్పాటు చేశారు అందులో భాగంగా మెప్మా పట్టణ సమాఖ్య ఆధ్వర్యంలో ఎస్ హెచ్ జి మెంబర్స్ కి ఈ పథకం యొక్క ఉద్దేశాన్ని వివరించారు ఆయన మాట్లాడు తూ మెప్మా ఆధ్వర్యంలో తాగునీటి నిర్వహణ పార్కుల నిర్వహణ, కు ఎంపిక చేస్తామని తెలిపారు ఐదు స్వశక్తి సంఘాల సభ్యులకు గుర్తించి వారికి ఈ ప్రాజెక్టులు అప్పగిస్తామని ఒక్క ప్రాజెక్టు కు నిధులు కేటాయి స్తారని ఒక్కో సంఘ సభ్యురాలు అర్హత ఉన్న వారికి అప్పగించిన పనిని పూర్తి చేయాల్సి ఉంటుందని అన్నారు నెలకు 5000 రూపాయల వరకు ఉపాధి లభించే విధంగా పనులను అప్పగిఇస్తామని అన్నారు పనులు లేకుండా ఖాళీగా ఉన్న సభ్యులకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని అమృత్ మిత్ర యొక్క ముఖ్య ఉద్దేశం చెట్లను నాటి వాటిని సంరక్షించే బాధ్యత ఉంటుందని తెలియజేశారు దీనిపై విధి విధానాలు త్వరలోనే తెలియజేస్తామని ఈ సందర్భంగా తెలిపారు అనంతరం సంఘ సభ్యులకు వారికి కిట్లు అందజేసారు. దీని యొక్క ముఖ్య ఉద్దేశం చెట్లను నాటి వాటిని సంరక్షించే బాధ్యత ఎస్ హెచ్ జి మెంబర్స్ కి అప్పగించడం జరుగుతుంది. అందులో భాగంగా ఈరోజు సంఘ సభ్యులు మరియు మెప్మా ఆర్పీలు, టిఎంసి రవి శంకర్ తదితరులు పాల్గొన్నారు

## ఆదర్శ పాఠశాల 6 న తరగతి ప్రవేశ పరీక్ష ఫలితాల విడుదల

**సూర్య, నాగిరెడ్డి పేట్,**



మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల లో ఆరవ తరగతిలో చేరేందుకు నిర్వహించిన ప్రవేశ పరీక్ష ఫలితాల జాబితా విడుదలైనట్లు ప్రిన్సిపాల్ రాంప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రం గోపాల్పేట లోని తెలంగాణ మోడల్ స్కూల్లో ఆరవ తరగతి లో ప్రవేశానికి ఎంపికైన విద్యార్థుల జాబితాను పాఠశాలలోని నోటీసు బోర్డులో ప్రదర్శించబడిందన్నారు. ఎంపికైన విద్యార్థులు జాబితా చేయబడిన పత్రాలను మే 31వ తేదీ లోపు పాఠశాలలో సమర్పించాలని సూచించారు. మే 31, 2025 నాటికి అడ్మిషన్లు పూర్తి చేయని విద్యార్థుల పేర్లను తొలగించి జూన్ 3, 2025 న మెరిట్లో ఉన్న ఇతర విద్యార్థులతో సీట్లను భర్తీ చేస్తామని తెలిపారు. ఆరవ తరగతిలో చేరే విద్యార్థులు తమ ఆన్లైన్ దరఖాస్తు ప్రింట్ అవుట్ పత్రం, టి సి, కుల ధ్రువీకరణ పత్రం, బోనఫైడ్ సర్టిఫికెట్, విద్యార్థి తల్లిదండ్రుల ఆధార్ కార్డుల జిరాక్స్ కాపీలు పాఠశాలలో సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు.

## వ్యాక్సియేషన్ ప్రక్రియను పరిశీలించిన హెచ్ ఈ ఓ

**సూర్య- బిక్కనూర్**

మండల కేంద్రం లోని ఒకటవ ఆరోగ్య ఉప కేంద్రాన్ని ఆరోగ్య విస్తీర్ణ అధికారి బుధవారం వ్యాక్సియేషన్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా చిన్నారులకు అందిస్తున్న టీకాల వివరాలను చిన్నారుల తల్లిదండ్రులను అడిగి తెలుసు కున్నారు. క్రమం తప్పకుండా ఆరోగ్య సిబ్బంది సలహా మేరకు చిన్నారులకు టీకాలు వేయించాలని తల్లిదండ్రులకు వివరించారు. వ్యాక్సియేషన్ వేయిం చుకొని చిన్నారులను గుర్తించి ఈనెల 28వ తేదీ లోపు టీకాలు వేయించా లని ఆరోగ్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది సతీష్, శ్యామల, ఆశా కార్యకర్తలు సంతోషి,సుకన్య ఉన్నారు

## బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**- డీఈవో రాజు**

**సూర్య- బిక్కనూర్**

ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాల లలో అన్ని రకాల వసతు లు కల్పించడం జరిగింద ని, ఈ విషయాన్ని విద్యా ర్థుల తల్లిదం డ్రులకు వివరించి ప్రభుత్వ పాఠశా లలోని చదివించే విధంగా బడిబాట కార్యక్ర మాన్ని మండలంలోని అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు నిర్వహించి పెద్ద ఎత్తున విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని జిల్లా విద్యాధికారి రాజు ఉపాధ్యాయులకు సూచి ంచారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశా లలో సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎం ఓ వేణు, మండల విద్యా వనరుల అధికారి రాజా గంగారెడ్డి, మండల నోడల్ అధికారి శ్రీనాథ్, మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు, సి ఆర్ పి వైద్య సంపత్ సిబ్బంది ఉన్నారు

## మూడవరోజు శత చండి మహా యజ్ఞం

**సూర్య రెంజల్**

మండలంలోని కందకుర్తి త్రివేణి సంగమ గోదావరి నది ఒడ్డున నిర్మించిన శ్రీ సీతారామ దమ్ సంత్ ఆశ్రమ నందు శనీశ్వరా లయ వార్షికోత్సవం పురస్కరించు కొని గత మూడు రోజుల నుండి యజ్ఞ హెూమ మహా కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈనెల 19 తేదీ నుండి తొమ్మిది రోజులపాటు వార్షికోత్సవం సందర్భంగా వివిధ కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని శ్రీ సీతారాం త్యాగి మహా రాజ్ తెలిపారు. కందకుర్తి త్రివేణి సంగమం గోదావరిలో పుణ్య స్నానాన్ని ఆచరించి, భక్తులు ఆలయంలో చేపడుతున్నటువంటి కార్యక్రమం లో పాల్గొని భగవంతుని అనుగ్రహం పొందాలన్నారు. అనంతరం భక్తుల సౌకర్యార్థం మేరకు అన్న ప్రసాద అందజేయటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ స్వామీజీలు, వేద పండితులు, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

## వివాహ కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు

**సూర్య నిజాంసాగర్**

జుక్కల్ నియోజకవర్గం లోని పలు గ్రామాల్లో బుధవారం జరిగిన వివాహ వేడుకల కార్యక్ర మాల్లో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు పాల్గొన్నారు. వివాహ వేడుకల్లో పాల్గొన్న ఆయన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు నిజాంసాగర్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్, పిట్లం మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయ కులు అడ్వకేట్ రాంరెడ్డి,గుర్రపు శ్రీనివాస్, రామా గౌడ్ ,బంగ్లా ప్రవీణ్, జగన్,జీవన్, లతోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.